క్లుప్తంగా

విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు



విద్యార్థులు, ఉపాధ్యాయులతో సునీల్‌కుమార్‌మహంతి

మందస: విద్యా వ్యవస్థలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న విప్లవాత్మక మార్పులతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫైర్ అండ్ సేఫ్టీ సీఈవో సునీల్‌కుమార్ మహంతి(విశాఖపట్నం) అన్నారు. మండలంలోని పొత్తంగి–సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉత్తమ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు ప్రభుత్వం కల్పించిదన్నారు. నూతన విద్యా విధానంతో విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, పొత్తంగి పంచాయతీ బలరాంపురం గ్రామానికి చెందిన తాను కూడా విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్నానని సునీల్‌కుమార్‌మహంతి చెప్పారు. అనంతరం పాఠశాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు బహుమతులు అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు దల్లి జానకిరావురెడ్డి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ శివప్రసాద్‌మహంతి, హెచ్‌ఎం నగిరి తారకేశ్వరరావు, ఉపాధ్యాయులు శిష్టు సోమనాథ్, దువ్వ వైకుంఠరావు, బత్తుల మురళీమోహన్, సానా కామేశ్వరరావు, దుంపల మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

‘టీడీపీతోనే అభివృద్ధి’

కంచిలి: టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. మండలంలోని మకరాంపురం పంచాయతీ పరిధిలో సామాజిక భవనంతో పాటు పలు శంకుస్థాపనలకు మంగళవారం ఆయన హాజరయ్యారు. రాష్ట్రంలో గడచిన నాలుగేళ్లలో ఎటువంటి అభివృద్ధి, సంక్షేమం జరగలేదని పేర్కొన్నారు. కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్యే బెందాళం అశోక్, సర్పంచ్ తమరాల ఝాన్సీ, టీడీపీ మండల అధ్యక్షుడు బి.కురయ్య, టి.వి.రమణ, టి.కృష్ణారావు పాల్గొన్నారు.

రైస్ బండి ఆపరేటర్‌పై టీడీపీ కార్యకర్త దాడి



వివరాలు సేకరిస్తున్న పోలీసులు

పలాస/కాశీబుగ్గ: పలాస మండలం అల్లుకోల గ్రామంలో ప్రభుత్వం రైస్ సరఫరా చేస్తున్న బండి ఆపరేటర్‌పై మంగళవారం సాయంత్రం అదే గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త పైల గిరిధర్‌రావు దాడి చేశాడు. ఆయనను కొట్టడంతో పాటు కులం పేరుతో దూషించాడు. దీంతో బాధితులైన రైస్ బండి ఆపరేటర్ కుప్పిలి శివ కుమార్, సహాయకుడు కొర్రాయి అజయ్ కాశీబుగ్గ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఏఎస్ఐ బి.గణపతిరావు వివరాలు నమోదు చేసి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. బాధితులు పలాస ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిలో వైద్య సేవలు పొందుతున్నారు.

జగనన్న సురక్ష.. అర్హులకు రక్ష

జగనన్న సురక్ష కార్యక్రమం అర్హత ఉన్నా సాంకేతిక కారణాలతో పథకాలు అందుకోలేకపోయిన లబ్ధిదారులకు రక్షణగా నిలుస్తోందని వక్తలు పేర్కొన్నారు. ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల్లో జగనన్న సురక్ష క్యాంపులు జోరుగా సాగుతున్నాయి. దీనిలో భాగంగా సాంకేతిక సమస్యలతో పథకాలు అందనివారి సమస్యలను తక్షణమే పరిష్కరిస్తున్నారు. కావాల్సిన ధ్రువపత్రాలను వెంటనే జారీ చేస్తున్నారు. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



నందిగాం: హర్షబడలో మాట్లాడుతున్న కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్



కవిటి: జగతిలో ధ్రువపత్రాలు అందజేస్తున్న నర్తు రామారావు తదితరులు



కంచిలి: తలతంపరలో ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎంపీపీ దేవదాస్‌రెడ్డి తదితరులు



టెక్కలి: అయోధ్యపురంలో ధ్రువపత్రాలు అందజేస్తున్న నాయకులు



వజ్రపుకొత్తూరు రూరల్: బాతుపురంలో ధ్రువపత్రాలు అందజేస్తున్న దృశ్యం



పలాస: మాకన్నపల్లిలో లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న నాయకులు



మందస: మాట్లాడుతున్న ఎంఎల్‌వో చినసాన సందీప్‌రెడ్డి



వజ్రపుకొత్తూరు: అనంతగిరిలో జగనన్న సురక్ష నిర్వహిస్తున్న దృశ్యం



ఇచ్ఛాపురం: ధ్రువపత్రాలు అందజేస్తున్న జెడ్పీ వైర్‌పర్సన్ పిరియా విజయ తదితరులు



సోంపేట: పలాసపురంలో ధ్రువపత్రాలు అందజేస్తున్న ఎంపీపీ నిమ్మన దాస్



కాశీబుగ్గ: పద్మనాభపురంలో ధ్రువపత్రాలు అందజేస్తున్న చైర్మన్ గిరిబాబు



సంతబొమ్మాళి: మాట్లాడుతున్న టెక్కలి సమన్వయకర్త దువ్వాడ వాణి

ఇప్పుడు ప్రజలు గుర్తొస్తున్నారా..?

- కరోనా సమయంలో ఎక్కడికి వెళ్లారు
- టీడీపీ నాయకులపై వైఎస్సార్‌సీపీ నాయకుల మండిపాటు



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

టెక్కలి: ఎన్నికలు సమీపిస్తుండడంతో టీడీపీ నాయకులకు ఇప్పుడు ప్రజలు గుర్తొస్తున్నారని టెక్కలి వైస్ ఎంపీపీ ఎం.కిషోర్‌తో పాటు వైఎస్సార్‌సీపీ నాయకులు మండిపడ్డారు. మంగళవారం టెక్కలిలో వారు మాట్లాడుతూ.. కరోనా సమయంలో ప్రజలు ఎలా ఉన్నారో కనీసం పట్టించుకోని టీడీపీ నాయకులకు, ఇప్పుడు ఎన్నికల కోసం అన్న క్యాంటిన్ పేరుతో అన్నం పెట్టాలనే ఆలోచన వచ్చిందా అని ప్రశ్నించారు. కరోనా విపత్కర సమయంలో ప్రాణ భయంతో ఇళ్లల్లో టీడీపీ నాయకులు దాక్కున్నారని గుర్తు చేశారు. ఆ సమయంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రజలను ఆదుకున్న తీరుకు ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసలు వచ్చాయని తెలియజేశారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిలో భాగంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జిల్లాతో పాటు టెక్కలి నియోజకవర్గానికి అత్యధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో టెక్కలిలో వైఎస్సార్‌సీపీ విజయం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. సమావేశంలో జి.అప్పలరెడ్డి, ఎ.రాహుల్, కె.కామేష్, బి.రాకేష్, పి.అప్పలనాయుడు, ఎస్.అప్పలస్వామి, డి.కామన్న, డి.శ్రీను, బి.భాస్కరరావు, బి.బైరాగి, ఎ.రవికుమార్, ఎస్.హరినారాయణ, బి.డిల్లేశ్వరరావు, డి.పోలయ్య, జి.రాజేష్, బి.ఉదయ్, పి.చంద్రశేఖర్, బుసకల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలు గుర్తింపు



సర్వే నిర్వహిస్తున్న అధికారులు

టెక్కలి: స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలోని సర్వే నంబర్ 531/18 లో ఉన్న శ్యామసుందరస్వామి దేవస్థానానికి చెందిన స్థలంలో ఆక్రమణలు గుర్తించారు. దేవస్థానం ఈవో వి.వి.ఎస్.నారాయణ ఆధ్వర్యంలో మంగళవారం భూసర్వే నిర్వహించారు. మొత్తం 1 ఎకరా 22 సెంట్ల స్థలానికి గాను సుమారు 10 సెంట్ల స్థలం ఆక్రమణకు గురైనట్లు అధికారులు తెలియజేశారు. ఆక్రమణదారులకు నోటీసులు అందజేసి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

- టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి
- కొత్తపేటలో గడప గడపకూ మన ప్రభుత్వం



లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న దువ్వాడ వాణి తదితరులు

కోటబొమ్మాళి: ప్రతి ఒక్కరికీ మంచి చేస్తున్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి, నియోజకవర్గ పరిశీలకుడు, మారిటైం బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి కోరారు. మండలంలోని కొత్తపేటలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి గత నాలుగేళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికుల సమస్యలు తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో సంతబొమ్మాళి జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి, వైస్ ఎంపీపీ దుక్క రోజా, పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళీ, మాజీ ఎంపీపీ సంపతిరావు రాఘవరావు, మండల కో–ఆప్షన్ సభ్యుడు రంజాన్ రాజాబాయ్, రైతు సమాఖ్య జిల్లా సభ్యుడు కవిటి రామరాజు, జేసీఎస్ కన్వీనర్ గెడ్డవలస నాగభూషణరావు, సర్పంచ్‌లు రాంపాత్రుని సావిత్రి, ఆర్.రంగారెడ్డి, నూక సత్యరాజ్, గురువెల్లి కేశవరావు, సుంకరి జనార్ధన, బొనే ఎల్లయ్య, బొడ్డు వెంకటరమణ, కొళ్ల సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

నిత్యావసర సరుకులు పంపిణీ

ఇచ్ఛాపురం: పట్టణంలోని 45 పేద కుటుంబాలకు నెల రోజులకు సరిపడే నిత్యావసర వస్తువులతో కూడిన కిట్లను మంగళవారం పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ క్రిస్టియన్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రత్తి అన్వేష్ అధ్వర్యంలో కెనరా బ్యాంక్ కార్యాలయంపై ఉన్న క్రిస్టియన్ మైనారిటీ సెల్ కార్యాలయం వద్ద కిట్లు అందజేశారు. కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు బిషప్ డా.డీఎస్‌వీఎస్ కుమార్, వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం జిల్లా అధ్యక్షుడు తాడి ఆదిరెడ్డి, మున్సిపల్ కో–ఆప్షన్ సభ్యుడు ప్రత్తి విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నాడు–నేడు పనులు పరిశీలన

నందిగాం: మండలంలోని లఖిదాసుపురం ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నాడు–నేడు అభివృద్ధి పనులను ఎంఈవో–2 అన్నపురం చిన్నారావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నాడు–నేడులో ఇంతవరకు జరిగిన పనుల వివరాలు హెచ్‌ఎం చిలుకు కృష్ణారావుకు అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన పనులు పూర్తిచేసి భవనాలు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఆయనతో పాటు జేఈ బెనర్జీ, ఇంజినీరింగ్ అసిస్టెంట్ వంశీ తదితరులు ఉన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

వజ్రపుకొత్తూరు రూరల్: రైతు సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమని సర్పంచ్ వడ్డి సరిత అన్నారు. మండలంలోని డోకులపాడు సచివాలయం వద్ద రైతులకు రాయితీ విత్తనాలను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతు పక్షపాతి అన్నారు. రైతు వద్దకే విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, ట్రాక్టర్లు, ఇతర యంత్రాలు, పనిముట్లు అందజేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

ఇచ్ఛాపురం రూరల్: ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని వైస్ ఎంపీపీ దున్న గురుమూర్తి అన్నారు. డొంకూరు అంగన్‌వాడీ కేంద్రంలో వైఎస్సార్ పోషణ అభియాన్ కిట్లు అందించారు. అన్ని పోషకాలతో లభించే ఆహార పదార్థాలు, కిట్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

విద్యకు ప్రభుత్వం పెద్దపీట

కవిటి: విద్యకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అమ్మఒడి ఉత్సవాలను మంగళవారం నిర్వహించారు. ఈ ఏడాది పాఠశాలకు చెందిన 535 మందికి రూ.80.25 లక్షల నగదు బదిలీ జరగడం ఆనందదాయకమన్నారు. కార్యక్రమంలో పి.లక్ష్మణరావు, వై.నీలయ్య, కృష్ణారావు, పీఎం తిలక్, పి.నీలాచలం, రమణమూర్తి, ఎంఈవో ధనంజయ మజ్జి పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణదానం

సంతబొమ్మాళి: రక్తదానం చేస్తే ఆపదలో ఉన్నవారికి ప్రాణదానం చేసినట్లేనని డిప్యూటీ డీఎంహెచ్‌వో లక్ష్మీ తులసి అన్నారు. మండలంలోని నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రిమ్స్ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని సర్పంచ్ పిలక బృందాదేవి ప్రారంభించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ డాక్టర్లు పరిమళ, నందిని తదితరులు పాల్గొన్నారు.

సీలింగ్ ఫ్యాన్లు వితరణ

కవిటి: మండలంలోని డి.గొనపపుట్టుగ ఎంపీటీసీ సభ్యుడు చందాన పూర్ణచంద్రుడు స్థానిక ఉన్నత పాఠశాలకు సీలింగ్ ఫ్యాన్లు, ఆర్‌వో వాటర్ క్యాన్‌లు మంగళవారం వితరణగా అందించారు. కార్యక్రమంలో గ్రామస్తులు చందనం, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

చెత్త నుంచి సంపద తయారు చేయాలి

సోంపేట: సచివాలయాల పరిధిలో చెత్తతో సంపద తయారీ కేంద్రాలను సక్రమంగా నిర్వహించి, చెత్త నుంచి సంపద తయారు చేయాలని టెక్కలి డీఎల్‌పీవో ఐ.వి. రమణ సూచించారు. సోంపేట మేజర్ పంచాయతీలో చెత్తతో సంపద తయారీ కేంద్రాన్ని మంగళవారం పరిశీలించారు. కార్యక్రమంలో ఈవో వరప్రసాద్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

కాశీబుగ్గ: స్థానిక ప్రభుత్వ వెనుకబడిన కళాశాల బాలుర వసతి గృహం నందు ప్రవేశాలకు ఇంటర్మీడియట్, డిగ్రీ, ఐటీఐతో పాటు తత్సమానమైన అర్హతలు గల విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కాశీబుగ్గ బీసీ వెల్ఫేర్ అధికారి నీలాపు ఉపేంద్రరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని పూర్తి వివరాలకు 96180 99476 సంప్రదించాలని కోరారు.

పూర్వ విద్యార్థుల వితరణ

నందిగాం: స్థానిక ఉన్నత పాఠశాలలో 1985–90 మధ్యకాలంలో విద్యనభ్యసించిన విద్యార్థులు పాఠశాలకు అవసరమైన సౌండ్ సిస్టంలు హెచ్‌ఎం యర్నాగుల హరిబాబుకు మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో ఆ బ్యాచ్ విద్యార్థులు పాల్గొన్నారు.

అల్లూరి జీవితం స్ఫూర్తిదాయకం

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని పలువురు వక్తలు అన్నారు. ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల్లో ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. యువత ఆయన అడుగు జాడల్లో నడవాలని సూచించారు.

– సాక్షి నెట్‌వర్క్



కాశీబుగ్గ: బ్రాహ్మణతర్లాలో అల్లూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



కాశీబుగ్గ: ఒడియా పాఠశాల వద్ద అల్లూరి జయంతి వేడుకలు



పలాస: మామిడిపల్లిలో సీతారామరాజు విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, గ్రామస్తులు



నందిగాం: పెద్దతామరాపల్లి పాఠశాలలో అల్లూరి జయంతి వేడుకలు



ఇచ్ఛాపురం రూరల్: అల్లూరి వేషధారణలో ఎం.తోటూరు ప్రాథమిక పాఠశాల విద్యార్థి



కవిటి: పెద్ద ఎర్రగోవిందపుట్టుగ పాఠశాలలో అల్లూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం



సోంపేట: జింకిభద్రలో అల్లూరి విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ నిమ్మన దాస్



ఇచ్ఛాపురం: అల్లూరి విగ్రహానికి నివాళులర్పిస్తున్న స్థానికులు



టెక్కలి: మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ గోవిందమ్మ